# ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

## ఇండియన్ పాలిటీ

1. కిందివాటిలో దేశ పౌరసత్వంతోపాటు, రాష్ట్ర పౌరసత్వం కూడా అమల్లో ఉన్న రాష్ట్రం ఏది?
   1) గోవా 2) మణిపూర్
   3) సిక్కిం 4) జమ్మూ-కశ్మీర్
2. దిల్లీ శాసనసభ సమావేశంలో లేనప్పుడు పరిపాలనాపరమైన అవసరాల కోసం లెఫ్టినెంట్ గవర్నర్ ఏ అధికరణం ప్రకారం ఆర్డినెన్సులు జారీ చేస్తారు?
   1) 238-ఎ 2) 238-సి
   3) 239-ఎ 4) 239-బి
3. కామన్ సివిల్ కోడ్‌ను అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వానికి మాండమస్ రిట్‌ను జారీ చేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు ఏ కేసు తీర్పు సందర్భంగా పేర్కొంది?
   1) మహర్షి అవదేవ్ (vs) యూనియన్ ఆఫ్ ఇండియా
   2) బలార్షా (vs) స్టేట్ ఆఫ్ బాంబే
   3) పన్నీలాల్ భన్సీలాల్ పాటిల్ (vs) ఆంధ్రప్రదేశ్
   4) పుఖ్‌రాజ్ బీ (vs) కాదర్ వలీ
4. కిందివాటిలో రాష్ట్రపతి అనుమతితో ప్రవేశపెట్టాల్సిన బిల్లులు ఏవి?
   1) రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ బిల్లులు
   2) ద్రవ్య బిల్లులు
   3) ఆస్తుల జాతీయీకరణ బిల్లులు
   4) పైవన్నీ
5. ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలను తర్వాతి తేదీకి లేదా సమయానికి అర్ధాంతరంగా వాయిదా వేయడాన్ని ఏం అంటారు?
   1) ప్రోరోగ్ 2) సైనిడై
   3) అడ్జోర్న్ 4) గిలెటిన్
6. కిందివారిలో హిందూ కోడ్ బిల్లు విషయంలో నెహ్రూతో విభేదించి, కేంద్ర మంత్రిమండలికి రాజీనామా చేసింది ఎవరు?
   1) సర్దార్ వల్లభాయ్ పటేల్
   2) మౌలానా అబుల్ కలాం ఆజాద్
   3) అంబేడ్కర్ 4) జగ్జీవన్ రావ్
7. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాన్ని పంపిణీ చేసే కేంద్ర ఆర్థిక సంఘాన్ని రాష్ట్రపతి ఏ అధికరణ ప్రకారం నియమిస్తారు?
   1) 280 2) 281 3) 282 4) 283
8. 'అవశిష్ట అంశాలపై కేంద్రం రూపొందించే శాసనాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి' అని తెలిపే అధికరణ ఏది?
   1) 254 2) 248 3) 253 4) 242
9. ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షను పూర్తిగా రద్దు చేసి, క్షమాభిక్షను ప్రసాదించడాన్ని ఏమంటారు?
   1) రిప్రైవ్ 2) రెస్పైట్
   3) రెమిషన్ 4) పార్డన్
10. దేశంలో విధించిన అత్యవసర పరిస్థితి ఎలా రద్దు అవుతుంది?
    1) పార్లమెంటు సాధారణ తీర్మానం ద్వారా
    2) రాష్ట్రపతి సాధారణ ప్రకటన ద్వారా
    3) 1, 2 4) 1 మాత్రమే
11. 'కేబినెట్' అనే పదాన్ని భారత రాజ్యాంగంలో ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
    1) 41 2) 42 3) 43 4) 44
12. రాజ్యసభకు ఛైర్మన్‌గా వ్యవహరించే ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే తీర్మానాన్ని మొదటగా ఏ సభలో ప్రవేశపెట్టాలి?
    1) రాజ్యసభలో మాత్రమే
    2) లోక్‌సభలో మాత్రమే
    3) పై రెండు సభల్లోనూ ప్రవేశపెట్టవచ్చు
    4) పైవేవీ కావు
13. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మొదట ఆమోదించిన రాష్ట్రం ఏది?
    1) గోవా 2) ఆంధ్రప్రదేశ్
    3) సిక్కిం 4) జమ్మూ-కశ్మీర్
14. ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు ఎంత కాలం లోగా ఆ పదవిని భర్తీ చేయాలని రాజ్యాంగం సూచించింది?
    1) 6 నెలలు 2) ఏడాది
    3) 3 నెలలు 4) రాజ్యాంగంలో పేర్కొనలేదు



★ కింద పేర్కొన్నవాటిలో సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాని అంశాలను గుర్తించండి. *జవాబు: 4*
ఎ) దేశ రక్షణకు సంబంధించిన అంశాలు
బి) గూఢచార సంస్థలు అందించే సమాచారం
సి) కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికి ఇచ్చే సలహాలు
డి) విదేశాలతో కుదుర్చుకున్న అంశాలు
1) ఎ, బి, సి 2) ఎ, బి మాత్రమే
3) ఎ, డి మాత్రమే 4) పైవన్నీ

# అత్యవసర పరిస్థితి ఎలా రద్దవుతుంది..?

15. సభలో ఏదైనా బిల్లుపై గానీ, తీర్మానంపై గానీ బలాబలాలు సమానం అయినప్పుడు సభాధ్యక్షుడు ఏ అధికరణ ద్వారా తన నిర్ణాయక ఓటును ఉపయోగించుకుంటాడు?
    1) 103 2) 99 3) 100 4) 102
16. కిందివారిలో ఉపరాష్ట్రపతిగా పనిచేసి, రాష్ట్రపతి అయిన వారిని గుర్తించండి.
    ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) జాకీర్ హుస్సేన్
    సి) కె.పి. నారాయణన్ డి) జ్ఞానీ జైల్‌సింగ్
    1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
    3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి
17. 'గవర్నర్ పేరు మీదుగా రాష్ట్ర పరిపాలనను నిర్వహించడాన్ని ఏ న్యాయస్థానంలోనూ సవాల్ చేయరాదు' అని తెలిపే అధికరణ ఏది?
    1) 166 (1) 2) 166 (2)
    3) 167 (a) 4) 167 (b)
18. గవర్నర్ వ్యవస్థను బంగారు పంజరంలో రామచిలుక లాంటిదని అభివర్ణించిన వారు ఎవరు?
    1) భోగరాజు పట్టాభి సీతారామయ్య
    2) డా. B.R. అంబేడ్కర్
    3) సరోజినీ నాయుడు
    4) సచ్చిదానంద సిన్హా
19. కిందివాటిలో ఆదేశ సూత్రాలకు సంబంధించి సరికాని అంశం ఏది?
    1) ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేదు.
    2) ఆదేశిక సూత్రాలు సామాజిక పరమైనవి.
    3) ఇవి వైయక్తిక ప్రయోజనాలను పెంపొందిస్తాయి.
    4) వీటిని ఐర్లాండ్ నుంచి గ్రహించారు.
20. కింది కోర్టు విచారిస్తున్న ఒక కేసును వెంటనే నిలిపివేయమని పై కోర్టు ఆదేశించడం అనేది ఒక....
    1) హెబియస్ కార్పస్ రిట్ 2) మాండమస్ రిట్
    3) సెర్షియోరారి రిట్ 4) ప్రొహిబిషన్ రిట్
21. ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన 24 గంటల్లోగా సమీప కోర్టులో హాజరు పరచకపోతే, 24 గంటలు గడిచిన తర్వాత ఆ వ్యక్తి విడుదల అవ్వడానికి హక్కును కలిగి ఉంటాడని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పును ఇచ్చింది?
    1) ప్రకాష్ కదమ్ (Vs) రాంప్రసాద్ గుప్తా కేసు
    2) కర్తార్ సింగ్ (Vs) యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
    3) అబ్దుల్ సమద్ (Vs) స్టేట్ ఆఫ్ ఉత్తర్‌ప్రదేశ్ కేసు
    4) వెంకట రమణ దేవర (Vs) స్టేట్ ఆఫ్ మైసూర్ కేసు
22. కిందివాటిలో ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి గ్రహించనిది ఏది?
    1) వ్యాపార, వాణిజ్య చట్టాలు
    2) ఉమ్మడి జాబితా
    3) భాషలకు సంబంధించిన అంశాలు
    4) రాజ్యాంగ ప్రకియలో రాష్ట్రాలు పాల్గొనడం
23. ఒక సభ్యుడు ఏక కాలంలో రెండు సభల్లో సభ్యుడిగా ఉండకూడదని తెలియజేసే అధికరణ ఏది?
    1) 108 2) 103 3) 99 4) 101
24. భారత ప్రభుత్వం విదేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాలు, సంధులను దేశంలో అమలుపరిచే సందర్భంలో భారత పార్లమెంటు చేసిన చట్టాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేసే అధికరణ ఏది?
    1) 253 2) 252 3) 256 4) 251
25. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాజ్యాంగ గ్రహణం అంటే ఏమిటి?
    1) ప్రైవేటు చట్టం 2) పబ్లిక్ చట్టం
    3) రాజ్యాంగానికి ముందు చేసిన చట్టాలు
    4) రాజ్యాంగం తర్వాత చేసిన చట్టాలు
26. కిందివాటిలో రాష్ట్ర విధాన సభలో మంత్రిమండలి 15% మించకూడదని తెలిపే రాజ్యాంగ సవరణ ఏది?
    1) 91 2) 90 3) 89 4) 84



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

27. ఏ అధికరణం ప్రకారం గవర్నర్ ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు?
    1) 243-k 2) 243-I 3) 165 4) 243-D
28. Due process of law ను ప్రస్తావించిన కేసు ఏది?
    1) ఎ.కె. గోపాలన్ కేసు 2) శంకరీ ప్రసాద్ కేసు
    3) మేనకా గాంధీ కేసు 4) ఏదీకాదు
29. కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.
    ఎ) బాలల హక్కు చట్టం - 1938
    బి) వరకట్న నిషేధ చట్టం - 1961
    సి) వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం - 1976
    1) ఎ, సి 2) బి, సి
    3) ఎ మాత్రమే 4) ఏదీకాదు
30. లోక్‌పాల్ వ్యవస్థకు సంబంధించి సరికానిది ఏది?
    1) లోక్‌పాల్ వ్యవస్థను భారత రాష్ట్రపతి నియమిస్తారు.
    2) ఇది సెమీ జ్యుడీషియల్ వ్యవస్థగా పని చేస్తుంది.
    3) పౌర సమాజ సభ్యులు దీని పరిధిలోకి రారు.
    4) ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయలేదు.

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 7-1 | 13-4 | 19-3 | 25-3 |
| 2-4 | 8-2 | 14-4 | 20-4 | 26-1 |
| 3-1 | 9-4 | 15-3 | 21-3 | 27-2 |
| 4-4 | 10-3 | 16-2 | 22-4 | 28-3 |
| 5-2 | 11-4 | 17-2 | 23-4 | 29-3 |
| 6-3 | 12-1 | 18-3 | 24-1 | 30-4. |

## బయాలజీ

1. జంతువుల ప్రవర్తనను గురించి తెలియజేసే శాస్త్రం ఏది?
   ఎ) పరిణామశాస్త్రం బి) స్వరూపశాస్త్రం
   సి) మనోవిజ్ఞానశాస్త్రం డి) ఇథాలజీ
2. వైద్యుడు ఒక వ్యక్తిలో ఏ కణాల సంఖ్య అధికంగా ఉండటాన్ని గమనించి, అలర్జీ వచ్చిందని నిర్ధారించాడు?
   ఎ) ఇసినోఫిల్స్ బి) బేసోఫిల్స్
   సి) లింఫోసైట్స్ డి) మోనోసైట్స్
3. సకశేరుకాలు, అకశేరుకాల్లో అతి పెద్ద వర్గాలు వరుసగా .....
   ఎ) చేపలు - అనెలిడా బి) ఆర్థ్రోపోడా - చేపలు
   సి) చేపలు - ఆర్థ్రోపోడా డి) క్షీరదాలు - కీటకాలు
4. పరిణితిచెందిన వానపాములో ఏ ఖండితాల చుట్టూ క్లైటెల్లమ్ అనే నిర్మాణం ఉంటుంది?
   ఎ) 12-14 బి) 14-16
   సి) 16-18 డి) 12-18
5. కిందివాటిలో మలేరియా వ్యాధికి కారణమైన దోమ ఏది? (విశ్వవిజేత అలెగ్జాండర్ మలేరియా వల్ల మరణించారు).
   ఎ) క్యులెక్స్ దోమ బి) మగ ఎనాఫిలిస్
   సి) ఆడ ఎనాఫిలిస్ డి) ఎడిస్
6. కిందివాటిలో ఏ వ్యాధిని వైడాల్ పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు?
   ఎ) మలేరియా బి) ఫైలేరియా
   సి) టైఫాయిడ్ డి) ఎయిడ్స్
7. సరస్సుల్లో నీరు చల్లగా, నిలకడగా ఉండి, ఆక్సిజన్ తక్కువగా ఉండే ప్రాంతం ఏది?
   ఎ) ఎపిలిమ్నియాన్ బి) థర్మోక్లైన్
   సి) బెంథాస్ డి) హైపోలిమ్నియాన్
8. గ్లోబల్ వార్మింగ్‌కు కారణమైన ముఖ్య కాలుష్య కారకం ఏది?
   ఎ) CO బి) $CO_2$ సి) $SO_2$ డి) $NO_2$
9. పది జతల శ్వాస రంధ్రాల ద్వారా ఏ జీవి శ్వాస నాళ వ్యవస్థ పరిసరాలతో సంబంధాన్ని కలిగి ఉంటుంది?
   ఎ) వానపాము బి) చేప
   సి) బొద్దింక డి) నెమలి
10. కిందివాటిలో సరికానిది ఏది?
    ఎ) చేపలు - అమ్మోనియా బి) కప్ప - యూరియా
    సి) పక్షులు - యూరిక్ ఆమ్లం
    డి) వానపాము - అమ్మోనియా
11. ఎత్తయిన కొండపైకి ఎక్కిన నాగేంద్ర బుగ్గలు ఎర్రబడటానికి కారణం ఏమిటి?
    ఎ) ఎర్రరక్తకణాల్లోని హిమోగ్లోబిన్ శాతం పెరగడం
    బి) $O_2$ తక్కువగా ఉంటుంది కాబట్టి ఎర్రరక్తకణాల సంఖ్య సాధారణం కంటే ఎక్కువగా ఉండటం.
    సి) చర్మంలో రక్తప్రసరణ ఎక్కువ అవడం
    డి) $O_2$ తక్కువగా ఉండటం వల్ల హృదయస్పందన ఎక్కువ అవడం
12. కిందివాటిలో సరైన ప్రవచనం ఏది?
    i) శరీర బరువుతోపాటు గుండె బరువూ పెరిగి, హృదయస్పందనలు పెరుగుతాయి.
    ii) శరీర బరువుతోపాటు గుండె బరువు పెరిగి, హృదయస్పందనలు తగ్గుతాయి.
    iii) శరీర బరువుకూ హృదయస్పందనకూ సంబంధం లేదు.
    vi) హృదయస్పందనల సంఖ్య నాడీ స్పందనల సంఖ్య సమానం కాదు.
    ఎ) i, ii బి) ii, vi సి) ii డి) i
13. మసకచీకటిలో దృష్టికి ఉపయోగపడే రోడాప్సిన్ అనే ప్రోటీన్ కంటిలోని ఏ భాగంలో ఉంటుంది?
    ఎ) శంఖు కణాలు బి) దండ కణాలు
    సి) కనుపాప డి) శుక్ల పటలం
14. కిందివాటిలో జన్యుసంబంధ వ్యాధి కానిది ఏది?
    ఎ) థలసేమియా బి) హిమోఫీలియా
    సి) వర్ణాంధత డి) పెల్లగ్రా

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–డి | 4–బి | 7–డి | 10–డి | 13–బి |
| 2–ఎ | 5–సి | 8–బి | 11–బి | 14–డి. |
| 3–సి | 6–సి | 9–సి | 12–సి | |

ప్రతిభ పేజీలపై మీ అభిప్రాయాలు, సూచనలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net